SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 11 డిసెంబర్ 2021

విశాఖ ఉక్కు పరిరక్షణకు సంఘీభావంగా 12న శ్రీ పవన్ కళ్యాణ్ దీక్ష



విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించుకొనేందుకు కార్మికులు సాగిస్తున్న పోరాటానికి అండగా నిలుస్తూ జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ నెల 12వ తేదీన సంఘీభావ దీక్ష చేయనున్నారు.

స్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి సరైన స్పందన లేదు. కార్మికులు, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు తమ ఆందోళనను నిరవధికంగా కొనసాగిస్తూనే ఉన్నారు. వారికి నైతిక మద్దతు కొనసాగింపులో భాగంగా మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ నిరాహార దీక్ష జరుగుతుంది. ఉదయం 10 గం.కు దీక్ష ప్రారంభించి సాయంత్రం 5గం. ముగిస్తారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారితోపాటు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ఈ దీక్షలో కూర్చొంటారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ పి.ఏ.సి. సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గం, అనుబంధ విభాగాల చైర్మన్లు కూడా పాల్గొంటారు.

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని పునరాలోచించి వెనక్కి తీసుకోవాలని తొలుత కేంద్ర ప్రభుత్వంలోని పెద్దల్ని కలిసి లేఖ ఇచ్చింది శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్న సంగతి విదితమే. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటైందని, తెలుగువారికి ఈ ప్లాంట్ ఒక సెంటిమెంట్ అని నాడు ఢిల్లీలో వివరించారు. దీని పరిరక్షణ కోసం స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొని తెలుగువారి తరఫున తన గళాన్ని బలంగా వినిపించారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు ముఖ్యమంత్రి బాధ్యత తీసుకొని కార్మిక సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీ తీసుకువెళ్లాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు డిమాండ్ చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనా లేదు. 300 రోజులకుపైబడి విశాఖ ఉక్కు పరిరక్షణకు పోరాటం సాగిస్తున్నారు. వీరికి అండగా నిలిచేలా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ నెల 12న ఈ దీక్షను చేపడుతున్నారు.



జనసేన JANASENA

10-12-2021

విశాఖ ఉక్కు పరిరక్షణకు సంఘీభావంగా

12న శ్రీ పవన్ కళ్యాణ్ గారు దీక్ష

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించుకొనేందుకు కార్మికులు సాగిస్తున్న పోరాటానికి అండగా నిలుస్తూ జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ నెల 12వ తేదీన సంఘీభావ దీక్ష చేయనున్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి సరైన స్పందన లేదు. కార్మికులు, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు తమ ఆందోళనను నిరవధికంగా కొనసాగిస్తూనే ఉన్నారు. వారికి నైతిక మద్దతు కొనసాగింపులో భాగంగా మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ నిరాహార దీక్ష జరుగుతుంది. ఉదయం 10 గం.కు దీక్ష ప్రారంభించి సాయంత్రం 5గం. ముగిస్తారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారితోపాటు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ఈ దీక్షలో కూర్చొంటారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ పి.ఏ.సి. సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గం, అనుబంధ విభాగాల చైర్మన్లు కూడా పాల్గొంటారు.

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని పునరాలోచించి వెనక్కి తీసుకోవాలని తొలుత కేంద్ర ప్రభుత్వంలోని పెద్దల్ని కలిసి లేఖ ఇచ్చింది శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్న సంగతి విదితమే. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటైందని, తెలుగువారికి ఈ ప్లాంట్ ఒక సెంటిమెంట్ అని నాడు ఢిల్లీలో వివరించారు. దీని పరిరక్షణ కోసం స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొని తెలుగువారి తరఫున తన గళాన్ని బలంగా వినిపించారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు ముఖ్యమంత్రి బాధ్యత తీసుకొని కార్మిక సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీ తీసుకువెళ్లాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు డిమాండ్ చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనా లేదు. 300 రోజులకుపైబడి విశాఖ ఉక్కు పరిరక్షణకు పోరాటం సాగిస్తున్నారు. వీరికి అండగా నిలిచేలా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ నెల 12న ఈ దీక్షను చేపడుతున్నారు.

ఇట్లు

(పి.హరిప్రసాద్)

జనసేన అధ్యక్షులకు రాజకీయ కార్యదర్శి

ANDHRA PRADESH
D.NO. 11-1402, Sri Lakshmi Narasimha Colony,
Mangalagiri, Andhra Pradesh - 522503, India

TELANGANA
Plot No. 72, Prashasan Nagar,
Jubilee Hills, Hyderabad, Telangana - 500033, India,
Contact : 91-40-23545990

www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 11 డిసెంబర్ 2021

టీటీడీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కు అండగా నిలబడిన జనసేన నాయకుల అక్రమ అరెస్టులు - విడుదల

అండగా నిలిచిన జనసైనికులు, నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపిన పసుపులేటి హరిప్రసాద్

జనసేన నేతల అరెస్టులకు అండగా నిలిచిన 14 నియోజకవర్గాల ప్రతినిధులు
తేనె తుట్టెను కదిపారు... తమ ఉద్యమ తాకిడి, హోరు చూస్తారు...
అంతం కాదిది ఆరంభం...జనసేన హెచ్చరిక...

శతఘ్ని న్యూస్: చిత్తూరు జిల్లా, టీటీడీ అవుట్సోర్సింగ్ కార్మికుల, న్యాయమైన కోరికల సాధనకై, పరిపాలనా భవనం ముందు దీక్ష చేపడితే నేటి పాలక ప్రభుత్వం టిటిడి యాజమాన్యంతో కలిసి అతి కిరాతకంగా, రాక్షస దాడితో ఉదయం అరెస్టు చేసి, తిరుపతి సమీప ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్లకు తరలించి భయాందోళనలకు గురి చేయడం దారుణమని, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో విడుదలైన సందర్భంగా చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో జనసేన పార్టీ ప్రతినిధుల సమక్షంలో పసుపులేటి మాట్లాడుతూ... నేటి వైసిపి పాలలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు అనకొండ వలె వ్యవహరిస్తున్నారని, చలిచీమల చేత చిక్కి చచ్చిన పాములా... కార్మికుల ఉగ్రరూప ఆగ్రహానికి, బలికాక తప్పదని హెచ్చరించారు... జనసేన, వామపక్ష పార్టీల నాయకులు విడుదల సందర్భంగా అండగా నిలిచిన జనసైనికులు, నాయకులు అందరికీ పసుపులేటి హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

టీటీడీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కు అండగా నిలబడిన జనసేన నాయకుల అక్రమ అరెస్టులు

తిరుమల తిరుపతి దేవస్థానం ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ చేస్తున్న శాంతియుత ధర్నాని అడ్డుకున్న పోలీసులు... అండగా నిలబడ్డ జనసేన జిల్లా అధ్యక్షులు శ్రీ డా. పసుపులేటి హరిప్రసాద్ మరియు జనసేన నాయకులు.

శతఘ్ని న్యూస్: టీటీడీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ వారు శాంతియుతంగా 14 వ రోజు చేస్తున్న దర్నాని శుక్రవారం 10 డిసెంబర్ 2021 నాడు పోలీసువారు అక్రమంగా అడ్డుకొని కార్మికులకు మద్దతుగా నిలిచిన జనసేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, శ్రీమతి ఆకేపాటి సుభాషిణి, శ్రీ పగడాల మురళి, పార్టీ నేతలు శ్రీ మధుబాబు, శ్రీ రాజారెడ్డి, శ్రీ దేవర మనోహర్ తదితరులను అరెస్ట్ చేశారు. టిడిపి ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ను మరియు వారికి మద్దతు పలికిన జనసేన నాయకులను మరియు CPM, CITU నాయకులను పోలీసు వారు అక్రమంగా అరెస్ట్ చేసి MR.పల్లి దగ్గర ఉన్న పోలీస్ పెరడే గ్రౌండ్ దగ్గరికి తరలించారు. జనసేన పార్టీ తరఫున దీన్ని తీవ్రంగా ఖండిస్తూ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్ మరియు ఇతర నాయకులు స్పష్టం చేశారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శనివారం, 11 డిసెంబర్ 2021

టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులకు అండగా నిలిస్తే అరెస్టులు చేస్తారా?

శతఘ్ని న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధీనంలో పని చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికుల విధులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పోరాడుతుంటే ప్రభుత్వం నుంచి స్పందన లేదు సరికదా కార్మికుల దీక్షలను భగ్నం చేసేలా పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారు. అర్ధరాత్రి నుంచి కార్మికులను, మహిళలను అరెస్టులు చేస్తున్నారు. వేల మంది కార్మికుల పోరాటానికి అండగా నిలిచిన జనసేన నాయకులను సైతం కట్టడి చేసేందుకు అదుపులోకి తీసుకొంటున్నారు. ఈ చర్యలు అప్రజాస్వామికం. తమ డిమాండ్లను, బాధలను తెలియచేస్తూ ఆందోళనలు చేపట్టడం ప్రజాస్వామ్యంలో భాగం. ఇందుకు భిన్నంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నాం. టీటీడీ కార్మికులకు అండగా నిలిచిన జనసేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఆకేపాటి సుభాషిణి, ప్రోగ్రామ్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పగడాల మురళీ, పార్టీ నాయకులు శ్రీ మధుబాబు, శ్రీ రాజారెడ్డి, శ్రీ మనోహర్ దేవర తదితరులను అరెస్టు చేశారు. కార్మికులు గత 14 రోజుల నుంచి పోరాటం చేస్తుంటే జనసేన నాయకులు, జన సైనికులు అండగా నిలిచారు. సొసైటీలుగా ఏర్పడి కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులు విధులు నిర్వర్తిస్తుంటే ఇప్పుడు వారిని రోడ్డు మీదకు తెచ్చారు. శ్రామిక చట్టాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న టీటీడీ తక్షణమే తన నిర్ణయాలను పునరాలోచించుకొని కార్మికులకు, ఉద్యోగులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు.



జనసేన JANASENA

10-12-2021

టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులకు అండగా నిలిస్తే అరెస్టులు చేస్తారా?

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధీనంలో పని చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికుల విధులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పోరాడుతుంటే ప్రభుత్వం నుంచి స్పందన లేదు సరికదా కార్మికుల దీక్షలను భగ్నం చేసేలా పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారు. అర్ధరాత్రి నుంచి కార్మికులను, మహిళలను అరెస్టులు చేస్తున్నారు. వేల మంది కార్మికుల పోరాటానికి అండగా నిలిచిన జనసేన నాయకులను సైతం కట్టడి చేసేందుకు అదుపులోకి తీసుకొంటున్నారు. ఈ చర్యలు అప్రజాస్వామికం. తమ డిమాండ్లను, బాధలను తెలియచేస్తూ ఆందోళనలు చేపట్టడం ప్రజాస్వామ్యంలో భాగం. ఇందుకు భిన్నంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నాం. టీటీడీ కార్మికులకు అండగా నిలిచిన జనసేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఆకేపాటి సుభాషిణి, ప్రోగ్రామ్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పగడాల మురళీ, పార్టీ నాయకులు శ్రీ మధుబాబు, శ్రీ రాజారెడ్డి, శ్రీ మనోహర్ దేవర తదితరులను అరెస్టు చేశారు. కార్మికులు గత 14 రోజుల నుంచి పోరాటం చేస్తుంటే జనసేన నాయకులు, జన సైనికులు అండగా నిలిచారు. సొసైటీలుగా ఏర్పడి కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులు విధులు నిర్వర్తిస్తుంటే ఇప్పుడు వారిని రోడ్డు మీదకు తెచ్చారు. శ్రామిక చట్టాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న టీటీడీ తక్షణమే తన నిర్ణయాలను పునరాలోచించుకొని కార్మికులకు, ఉద్యోగులకు న్యాయం చేయాలి.

ఇట్లు

నాదెండ్ల మనోహర్

(నాదెండ్ల మనోహర్)

చైర్మన్, రాజకీయ వ్యవహారాల కమిటీ,

జనసేన పార్టీ

అక్రమ అరెస్టులను ఖండించిన రాజోలు జనసేన

అక్రమ అరెస్టులతో జనసేన పార్టీ ప్రజా ఉద్యమాలను ఆపలేరు...!!

టీటీడీ కాంట్రాక్టు కార్మికుల పై ప్రభుత్వం తన మొండి వైఖరి వీడాలి.

టీటీడీ పాలకమండలి వ్యాహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన వేల మంది బతుకులు రోడ్డున పడ్డాయి.

శతఘ్ని న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానన్ని వేదికగా చేసుకుని సాక్షాత్ ఆ శ్రీవేంకటేశుని సమక్షంలో కార్మికుల బతుకులు రోడ్డున పడేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం, ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న ప్రతిపక్షం (టీడీపీ) ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, టీటీడీ కాంట్రాక్టు కార్మికులకు అండగా నిలబడిన జనసేన పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి తప్పుడు కేసులు పెట్టి ప్రజా గొంతుక నొక్కే ప్రయత్నంలో భాగంగా కార్మికులకు వారి కుటుంబాలకు మద్దతుగా నిలిచిన జనసేన పార్టీ నాయకులు శ్రీ మనోహర్ దేవర మరియు జిల్లా ఇన్చార్జ్ శ్రీ పసుపులేటి హరిప్రసాద్ మరియు కార్మికులను పోలీసు లాఠీలు జూలిపించి మరి పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీ మనోహర్ దేవర మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని శాంతి యుతంగా దీక్ష చేస్తున్న వారిని ప్రత్యేక పోలీసు బలగాలతో అక్రమంగా అరెస్టు చేయడం తప్పుడు కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని అన్నారు మరియు ప్రభుత్వం తక్షణమే కార్మికులకు న్యాయం చేయాలని లేకపోతే భారీ మూల్యం చెలించుకోవాలి అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఇది అప్రజాస్వామికం మరియు హక్కులను కాలరాయడం అని తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజక వర్గం జనసేన పార్టీ బి సావరం వైస్ ప్రెసిడెంట్ శ్రీ రావూరి నాగబాబు, జనసేన నాయకులు శ్రీ రేకపల్లి సురేష్ బాబు, మలికిపురం మండల ఎంపీపీ శ్రీమతి మేడిచేర్ల సత్యవాణి రాము. రాజోలు వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందారాజు, శ్రీ బోనం సాయి, ఎంపీటీసీలు భైరా నాగరాజు, దార్ల కుమారి చినబాబు, రాజోలు లీగల్ సెల్ శ్రీ జాలెం శ్రీనివాస్, గుల్లింక బ్రహ్మానందం, గంగాధర్, బీజేపీ నాయకులు కటికిరెడ్డి గంగాధర్, కుంచె శ్రీనివాస్(పండు) జనసేన సేవాదళ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు జనసైనికులు, వీర మహిళలు తదతరులు తీవ్రంగా ఖండించారు.

వెంకన్న ధనాన్ని జగన్ కు తరలిస్తున్నారా..?

న్యాయమైన సమస్యల కోసం దీక్ష చేస్తుంటే అరెస్టులు చేస్తారా...

కడుపు నింప లేనివారికి జైల్లో పెట్టే హక్కు లేదు...

అలిపిరి వద్ద అడ్డుకుంటామని ఉదయాన్నే దొంగచాటుగా అరెస్ట్ చేశారు...

మా నాయకులను కార్మికులను వెంటనే విడుదల చేయకపోతే బారీ ఆందోళనలు చవిచూస్తారు...

జనసేన నేతలు ఆగ్రహం...

శతఘ్ని న్యూస్: ప్రపంచవ్యాప్తంగా తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు , అనేక రకాలుగా సేవలు చేస్తూ, ఈ కరోనా సమయంలో కూడా వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి శ్రమించే టీటీడీ అవుట్ సోర్సింగ్ కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చేకపోగా, శాంతియుతంగా టీటీడీ
ఎ.డి. బిల్డింగ్ వద్ద 14 రోజులుగా భారీ వర్షాలలో సైతం దీక్ష చేస్తున్న, అమాయకపు పారిశుద్ధ్య కార్మికులను శుక్రవారం ఉదయాన్నే ఏమరపాటుతో వారిని అతి రాక్షసంగా వాహనాల్లో లాక్కెళ్లి పోలీస్స్టేషన్లో బంధించడం అతికిరాతక చర్య అని జనసేన తిరుపతి నగర ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్బులో శుక్రవారం ఉదయం మీడియాతో ఆయన మాట్లాడుతూ అరెస్ట్ చేసిన సిపిఐ, సిపిఎం తదితర వామ, ప్రతిపక్ష పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అలిపిరి వద్ద భారీ ఆందోళనలను తలపెడతామని హెచ్చరించారు. సీఎం జగన్ టీటీడీ కార్మికుల కోరికలను తీరుస్తానని తుఫాన్ పర్యటనలు ఓ మహిళను ఓదారుస్తూ నమ్మబలికి, నేడు పోలీస్ స్టేషన్ లకు తరలించి మరియు హౌస్ అరెస్టులకు పాల్పడటం దారుణమన్నారు.
టిటిడి కార్మికుల గోడు, దేశం మొత్తం చూస్తుంటే, వైసిపి, టిడిపి అధిష్ఠానాలు పట్టించుకోకుండా జాప్యం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దాదాపు 5 వేల మంది కార్మికులు విధులు వదిలి నిరసనలో ఉంటే, తిరుమలలోని గెస్ట్ హౌస్ శుభ్రత కోల్పోవడంతో, అనంతపురం, ఒంగోలు ప్రాంతాలనుండి లేబర్ ని తీసుకువచ్చి టిటిడి వారు తాత్కాలికంగా వాడుకుంటున్నారన్నారు. తద్వారా టీటీడీకి నష్టం వాటిల్లిందని, ఇలా కూడా పాలకమండలి వెంకన్న రాబడికి గండి కొడుతున్నారని విమర్శించారు. రేపు జరగనున్న పాలకమండలి సమావేశాలలో కార్మికుల సమస్యలపై తక్షణం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనిని తమ నేత జనసేనాని దృష్టికి తీసుకెళ్లామని పవన్ కళ్యాణ్ కూడా మీడియా ముందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారని తెలిపారు.
ఈ విలేకరుల సమావేశంలో జనసైన నాయకులు రాజేష్ యాదవ్, హేమ కుమార్, సుమన్ బాబు, బాబ్జి, బీగాల అరుణ, అమృత, బాల తదితరులు పాల్గొన్నారు.

జనసేన నేతల అరెస్టులపై ఆగ్రహించిన జనసేన నాయకులు

ప్రాణాల కన్నా కేసులు ముఖ్యం కాదు...

అంత దారుణంగా అరెస్టు చేయుటకు వారు తీవ్రవాదులు కాదు నక్సలైట్లు కాదు...

సామరస్యంగా వారి సమస్యను పరిష్కరించమని అడుగుతున్న టీటీడీ FMS సామాన్య కార్మికులు మాత్రమే...

శతఘ్ని న్యూస్: తిరుపతి, ప్రెస్ క్లబ్ నందు ప్రెస్ మీట్ నిర్వహించి వెంటనే మా జనసేన నాయకులను, కార్మికులను రిలీజ్ చేయని పక్షంలో దేనికైనా సిద్ధపడుటకు, మేము సిద్ధంగా ఉన్నామన్న తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, మరియు జనసేన నాయకులు.

శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా లేదా...?

అంజూరు చక్రధర్

శతఘ్ని న్యూస్: ఉద్యోగ భద్రతకు ధర్నా చేస్తున్న టిటిడి Fంశ్ కార్మికులకు మద్దతుగా నిలిచిన జనసేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఆకేపాటి సుభాషిణి, ప్రోగ్రామ్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పగడాల మురళి, పార్టీ నేతలు శ్రీ మధుబాబు, శ్రీ రాజారెడ్డి, శ్రీ దేవర మనోహర్ తదితరులను మరియు టిటిడి FMS కార్మికులను అరెస్ట్ చేయడాన్ని, జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ తీవ్రంగా ఖండించారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 11 డిసెంబర్ 2021

పోతురాజు కాలువ పనులను పరిశీలించిన ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్

* పోతురాజు కాలువ ఆధునీకరణ ఎప్పుడు?
* మంత్రి శ్రీ బాలినేనికి ఇదో ఎన్నికల హామీగా మిగిలింది
* ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పెద్ద కబుర్లు చెప్పి ఇప్పుడు మరిచారు
* పోతురాజు కాలువ పరిశీలించిన ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు శ్రీ షేక్ రియాజ్

శతఘ్ని న్యూస్: ఒంగోలు నగరంలో ఆగిపోయినటువంటి పోతురాజు కాలువ ఆధునీకరణ పనులను శుక్రవారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రియాజ్ గారు పరిశీలించారు. ఆనంతరం ఈ సమస్యపై మాట్లాడుతూ...

-ఒంగోలు నగరానికి తూర్పువైపున 7.3 కిలోమీటర్లు పొడవు 150 అడుగుల వెడల్పుతో ప్రవహిస్తున్న పోతురాజు కాలువ గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమణలకు గురి అయ్యి నగరంలోని వ్యర్థాలతో పూడికతో నిండి పోయినది.

-ఈ కాలువ ఆధునీకరించి ఒంగోలు నగర శివారు కాలనీలను ముంపునకు గురి కాకుండా చేయవలెనని ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాలను విన్నవించుకుంటున్నారు.

-గతంలో లైలా తుఫాను కారణంగా శివారు ప్రాంతంలో ఉన్న సుమారు 25 కాలనీలు 10 అడుగుల మేర నీట మునిగి పోయిన అటువంటి పరిస్థితి అందరికీ తెలిసినదే.

-ఈ విషయం అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న బాలినేనిశ్రీనివాస్ రెడ్డి గారు ముంపు ప్రాంతాల్లో పర్యటించి పోతురాజు కాలువ ఆధునీకరించి ఆక్రమణలను తొలగించి శివారు కాలనీలను ముంపుకు గురి కాకుండా చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. సుమారు 15 సంవత్సరాలు గడిచిపోతున్నా ప్రతి ఎలక్షన్ లో మీ ప్రచార కార్యక్రమంలో ఇదే హామీని ఇస్తూ ఉన్నారు.

-గత ప్రభుత్వం 120 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచిన పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు ఇప్పటి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో రూ.30 కోట్ల రూపాయలు తగ్గించి రూ.90 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించారు. కానీ అవి ప్రారంభించిన కొద్దిరోజులకే ప్రస్తుతం ఆరు నెలల నుంచి ఆగిపోయి ఉన్నాయి

నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఈ సమస్యను తన ఓటు బ్యాంకు రాజకీయం కోసం సుమారు 150 అడుగుల ఉండాల్సిన కాలువ వెడల్పు 40, 30, 20 అడుగులు వెడల్పు కుదించారు.

-అప్పటి ప్లాన్ ప్రకారం కాలువ ఇరువైపులా ఉండాల్సిన రోడ్డు సైతం మరిచారు.

-ఒంగోలు నగరానికి ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్యను ఈ రోడ్డు ద్వారా కొంతమేరకైనా తగ్గించవచ్చు

-కాలువకు ఇరువైపులా ఉండాల్సిన రక్షణ గోడను సైతం 18 అడుగుల నుంచి 8 అడుగులు కుదించారు. ఇటువంటి రక్షణ గోడ వలన వరదను ఏ విధంగా ఆపగలరు.

-ఇటీవల సంభవించిన వరదల కారణంగా తిరుపతి పట్టణం ఎంతటి విపత్తును ఎదుర్కొన్నదో మనందరికీ తెలుసు. అదేవిధంగా మన ఒంగోలు నగరాన్ని కూడా కాలువ ఎత్తు తగ్గించి అదే పరిస్థితి తీసుకురావాలని చూస్తున్నారా.

-తక్షణమే కాలువ వెడల్పు కోసం ఇక్కడ ఇబ్బందులు పడుతున్న ఏరియాలో ఉన్న ప్రజలను ఖాళీ చేయించి వారికి పునరావాసం కల్పించి కాలువ వెడల్పు పెంచి కాలువ ఇరువైపులా రక్షణ గోడ ఎత్తు పెంచి రోడ్డు వేసే విధంగా చేపించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఒంగోలు జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, బొందిల శ్రీదేవి, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరుణ రాయపాటి,రాష్ట్ర కార్యక్రమల కార్యనిర్వహణ కార్యదర్శి బత్తుల రామకృష్ణ,జనసేన నాయకులు పిల్లి రాజేష్,ఆలా నారాయణ,తోట శబరి, దండే అనిల్, బొందిల మధు, మాల్యాద్రి నాయుడు, నరేంద్ర పోకల, భూపతి రమేష్,సాయి కుమార్, నరేష్ గంధం,అవినాష్ పర్చూరి, నాగరాజు ఈదుపల్లి, శ్రీను, వసంత, మరియు ప్రమీల, కోమలి, వాసుకి తదితరులు పాల్గొన్నారు.

నందలూరులో వరదబాధితులకు సాయమందించిన పశ్చిమగోదావరి జనసేన

శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం, చేయ్యేరు వరదల వల్ల సర్వం కొల్పయిన నియోజకవర్గ ప్రజలకు అండగా పశ్చిమగోదావరి జిల్లా జనసైనికులు దాదాపు 12 లక్షల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు అందివ్వడం జరిగింది.

ఆ నిత్యావసర సరుకులను శుక్రవారం నందలూరు జనసైనికులు కలిసి ఎర్రిపాయపల్లి, పాటూరులో నందలూరు జనసేన నాయకులు ప్రశాంత్ తిప్పాయపల్లి, సుబ్బూ, సాయి మరియు తన అంగవైకల్యాన్ని కూడా లెక్క చేయని జాకీర్ అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి జనసేన నాయకుడు నాగ ఆర్య, ఈశ్వర్, ఉపేంద్ర, మంకు వెంకటేశ్, ప్రవీణ్, శివ శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాజంపేట నియోజకవర్గ ప్రజలకు కష్టకాలంలో తొడుగా వున్న పశ్చిమగోదావరి జిల్లా జనసైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

జనసేన ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

శతఘ్ని న్యూస్: ఉంగుటూరు నియోజకవర్గం, రాజకీయ పార్టీలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సేవలో నిమగ్నం కావడం హర్షించదగ్గ విషయం అని గ్రామ పెద్దలు ఇంటి బాబ్జీ అన్నారు. నిడమర్రు గ్రామంలో జనసేన నాయకులు మైలవరపు సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మీనాక్షి ఐ ఆసుపత్రి గణపవరం వారి సహకారంతో డాక్టర్ హరినాథ్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి కంటి పరీక్షలు చేసి కళ్ళ జోళ్లు అందించారు. అదే విధంగా కళ్ళ శస్త్ర చికిత్సలు అవసరమైన సుమారు 50 మందికి ఆపరేషన్లు రాజమండ్రి గౌతమి నేత్రాలయలో చేయించనున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సేవలు అందించిన డాక్టర్ హరినాథ్ రెడ్డికి జనసేన నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు జనసేన నాయకులు వంగా రఘు, తోట పవన్, తానేటి నాగేశ్వరరావు, చిన్నం ఆనంద్, దూసనపూడి శ్రీను, దుసనపుడి ఉమా సురేష్, గౌతు వెంకన్న, తాతాజీ మరియు నందా తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 11 డిసెంబర్ 2021



ఆత్మకూరు జాతీయ రహదారి దిగ్బంధనం చేసిన జనసేన నాయకులు

చుక్కల భూములకు ఓటీఎస్ కల్పించండి
లక్షలాది రైతులను కాపాడండి
ప్రభుత్వ ఖజానాకు లక్ష కోట్లు చేరుతాయి

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ఎదుట చుక్కల భూముల సమస్యల ఉద్యమ నాయకుడు, జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్ ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, జిల్లాలోని వివిధ మండలాల నుండి రైతులతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు. దీంతో సుమారు 3 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. జనసేన పార్టీ నుండి నెల్లూరు సిటీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కావలి ఇన్ ఛార్జ్ అలహరి సుధాకర్, సూళ్లూరుపేట ఇన్ ఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్, సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు, మహిళా నాయకురాలు శిరీషారెడ్డి రైతులకు సంఘీభావంగా పాల్గొన్నారు. అరగంటకు పైగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు చేరుకుని నాయకుల్ని నిలువరించే ప్రయత్నం చేశారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఇంతలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యని తీసుకెళ్తామని రైతులకు భరోసా కలిగించడంతో వారు నిరసన విరమించారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్ ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చుక్కల భూముల సమస్యతో రైతులు అల్లాడిపోతున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నెల్లూరు జిల్లాలో మొదలైన ఈ సమస్యని తెలంగాణ ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించి రైతులకు అండగా నిలిస్తే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వప్రయోజనాలను ఆశిస్తోందన్నారు. చంద్రబాబు హయాంలో గుంటూరు జిల్లా చుక్కల భూముల రైతుల సమస్య పరిష్కారం జరిగిందని, ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లా చుక్కల భూముల రైతుల సమస్య తీరిందని, రాష్ట్రవ్యాప్తంగా ఒక విధానం తీసుకొచ్చి ఎందుకు ఈ సమస్యని పరిష్కరించకుండా ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఇప్పటికైనా ఒక విధానాన్ని తీసుకొస్తే 24 లక్షల ఎకరాల భూమికి విముక్తి లభిస్తుందని, సుమారు కోటి మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

జనసేన పార్టీ నెల్లూరు సిటీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలోని గృహాల విషయంలో అవసరం ఉన్నా లేకుండా శాశ్వత గృహ హక్కు చట్టం అంటూ ఓటీఎస్ విధానం పెట్టి డబ్బులు సమకూర్చుకుంటూ ఉందన్నారు. కానీ నిజంగా అవసరం ఉన్న చుక్కల భూముల అంశంలో రైతులకు మేలు చేకూరే విధానం ఎందుకు తీసుకురాలేకపోతున్నారు అని అన్నారు. ప్రభుత్వానికి 50 మందికి పైగా సలహాదారులున్నా ఎందుకు పనికిరాని వారుగా ఉన్నారని ఎద్దేవా చేశారు. శాశ్వత పట్టాలు ఉండి, ఓటీఎస్ అవసరం లేని గృహాలకు ఓటీఎస్ పెట్టి 10వేల రూపాయలు ఒత్తిళ్ళు చేస్తూ ప్రజల నుండి కట్టించుకోవడం కాదని ఇక్కడ నిజంగా రైతులు ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యకు ఓటీఎస్ పెట్టి పరిష్కరించాలని సలహా ఇస్తున్నామని, ఈ సలహాని సీఎం జగన్ రెడ్డి గారు పాటించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. చుక్కల భూములకు ఓటీఎస్ పెడితే ప్రభుత్వానికి నెల రోజుల్లో లక్ష కోట్లు ఖజానాకు చేకూరుతాయని తెలిపారు. తక్షణం ప్రభుత్వం చుక్కల భూముల అంశాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి రైతులు జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన వీరమహిళ దొండ కుసుమ నాయుడు

శతఘ్ని న్యూస్: విశాఖ జిల్లా, శుక్రవారం విశాఖపట్నం నగరంలో జరిగినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల సీనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ – 2021 పోటీలలో దొండ కుసుమ నాయుడు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ పాల్గొనడం జరిగింది. అందులో మహిళల 57 కేజీల విభాగంలో విశాఖ జిల్లా నుండి పోటీపడి సక్సెస్ ఫుల్ గా కాంపిటీషన్ లో పూర్తి చేసి దొండ కుసుమ నాయుడు ఫస్ట్ ప్లేస్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా దొండ కుసుమ నాయుడు మాట్లాడుతూ తనకి సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.

ఆలమూరు మండల మొదటి సమావేశంలో పలు ప్రజా సమస్యలపై దుమ్ము దులిపేసిన జనసేన పార్టీ పినపళ్ల సర్పంచ్ సంగీత శుభాష్!

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు మండల పరిషత్ మొట్టమొదటి సమావేశం శుక్రవారం చాలా ఉత్కంఠ భరితంగా సాగింది. ఆలమూరు వైయస్సార్ పార్టీ మండల పరిషత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే ప్రముఖ నాయకులు చిర్ల జగ్గిరెడ్డి ఈ సమావేశమునకు బిజీ షెడ్యూల్ మూలంగా మండల పరిషత్తు సభకు అందుబాటులో లేకపోయినా, కొత్తగా ఎన్నికైన ఎంపిటిసిలు, సర్పంచ్లు, ఆలమూరు మండల జడ్పిటిసి తోరాటి సీతామహాలక్ష్మి, ఆలమూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ తమ్మన సుబ్బలక్ష్మి, ఆలమూరు మండల వ్యవసాయ రైతు కమిటీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఆలమూరు మండల పరిషత్ అధికారిని ఝాన్సీ, మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి లక్ష్మీపతి, మండల హౌసింగ్ అధికారి జేజిబాబు, మండల ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, మరియు ఆలమూరు మండల పోలీస్ అధికారి ఎస్.శివ ప్రసాద్,ఇతర ఉన్నతాధికారులు, పలు శాఖలకు చెందిన వారు, పలువురు గ్రామాల సెక్రటరీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ఈ సమావేశమునకు అంతా పాల్గొన్నారు, ప్రతి ఒక్కరిని పలు అంశాల మీద, ఎంతో అనుభవంతో పినపళ్ల జనసేన పార్టీ సర్పంచ్ సంగీత సుభాష్, సభలో మాట్లాడిన తీరు ఎంతోమందిని ఆకట్టుకున్నదని, అలాగే మండల ప్రతిపక్ష నాయకులు తమ్మన భాస్కర రావు వారికి సహకారంగా ఎంతో తోడ్పాటు ఇచ్చారని, వీరితో పాటు పలువురు అధికార పార్టీ, ప్రతిపక్ష ఎంపిటిసిలు, సర్పంచ్లు, అందరూ, అధికారులతో చాలా ఐకమత్యంతో పలు ప్రజాసమస్యల మీద మాట్లాడి సభను జయప్రదం చేసి ఉన్నారు. ముఖ్యంగా సభలో పలు అంశాలపై చర్చ జరిగినది. ప్రభుత్వ ఇళ్లకు రిజిస్ట్రేషన్ పేరుతో ఎవరిని ఇబ్బంది పెట్టవద్దని, స్వచ్ఛంగా, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారికి మాత్రమే అధికారులు ఇబ్బంది పెట్టకుండా రిజిస్ట్రేషన్లు చేయాలని, గతంలో అధికారం రాకముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉచితంగా ఇల్లుకు ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్ చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని, నాణ్యమైన విద్య, ఆరోగ్యం, ప్రభుత్వాసుపత్రుల్లో మంచివైద్యం, అన్నిస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలని, మండలంలోని అన్ని గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీల శుభ్రత, ఆలమూరు మండలంలో ప్రధాన రహదారి, మరియు పలు గ్రామాల్లో ప్రధాన రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలని, మండలంలో విద్యుత్ సమస్యలు లేకుండాచేయాలని, అలాగే ఇల్లు నిర్మాణం చేసుకొనే వారికి ఇల్లుకు లోన్ మంజూరు చేయాలని, ఇసుక ర్యాంపుల్లో ప్రభుత్వ ధరలకే ఇసుకను అందించాలని, ముఖ్యంగా పంచాయతీల్లో నిధులు లేమితో కొట్టుమిట్టాడుతున్న సర్పంచులకు వెంటనే ప్రభుత్వం తీసుకున్న నిధులను, వెనక్కు విడుదల చేసి, నిధులు మంజూరు చేయాలని తెలియజేశారు. అంతేకాకుండా కరోనా టైంలో వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, ఏఎన్ఎమ్ జిఎన్ఎమ్, స్టాఫ్ నర్సులు, ఆశ వర్కర్లు చేసిన సేవలు, మేలు మర్చిపోలేనిదని, అదేవిధంగా పత్రిక, వీడియో జర్నలిస్టులపాత్ర చాలా ముఖ్యమైనదని, జర్నలిస్టులందరికీ కూడా పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, పినపళ్ల సర్పంచ్ సంగీత సుభాష్, ఆలమూరు మండలం ప్రతిపక్ష నాయకులు తమ్మన భాస్కర్ రావు ఆనందం వ్యక్తం చేస్తూ తెలియజేశారు.

జనసేన నాయకుల అక్రమ అరెస్టులు – అప్రజాస్వామికం: ఏపీ శివయ్య

అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం రోజున – టీటీడీ కార్మికుల హక్కులను కాళరాస్తున్న ప్రభుత్వం.
జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య.

శతఘ్ని న్యూస్: చిత్తూరు, టీటీడీలోని ఎఫ్ఎంఎస్ కార్మికుల నిరసన దీక్షలకు మద్దతుగా నిలిచిన చిత్తూరు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డా. శ్రీ పసుపులేటి హరిప్రసాద్ మరియు జనసేన పార్టీ మహిళా నాయకుల అక్రమ అరెస్టులను జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య తీవ్రంగా ఖండించారు. తిరుపతిలోని టీటీడీ ఏడీ బిల్డింగ్ ఎదుట టీటీడీ లోని ఎఫ్ఎంఎస్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నది విధితమే. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ తరపున మద్దతు పలుకుతూ జిల్లా అధ్యక్షులు అయిన డా.పసుపులేటి హరిప్రసాద్ తో పాటు రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పగడాల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం నాయకులు మరియు జిల్లా కార్యదర్శి దేవర మనోహర్, ఆనంద్ తదితర నాయకులను నిర్దాక్షిణ్యంగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అనంతరం చంద్రగిరి పోలీస్టేషన్ కు తరలించారు. టీటీడీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరడం నేరమా....? ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడానికి దుర్మార్గపు దాష్టీక పాలన చేయడానికి అధికార దర్పంతో పోలీసులను ఉపయోగించి శాంతియుతంగా నిరసన చేస్తున్న టీటీడీ కార్మికులను వారికి అండగా నిలిచిన జనసేన నాయకులను అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం రోజునే హక్కులను కాళరాసేవిధంగా అక్రమంగా అరెస్టు చేయడం అనైతికం. అరెస్టు చేసిన వారిని బేషరతుగా తక్షణమే విడుదల చేయాలి. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 11 డిసెంబర్ 2021



నిత్యావసర వస్తువుల పంపిణీ చేసిన జనసేన కువైట్ ఎన్నారై టీం

శతఘ్ని న్యూస్: చిట్వేలు మండలం తిమ్మాయపాలెం జనసేన పార్టీ మరియు కువైట్ ఎన్నారై టీం తిమ్మాయిపాలెం ఆధ్వర్యంలో తొగురుపేట, పాటూరు మరియు ఎరిపాపి గారి పల్లిలో నిత్యావసర వస్తువులు మరియు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురం సురేష్ సింగిరి నరస రామయ్య ముత్యాల కిషోర్ మాదాసు నరసింహ పాల్గొన్నారు.

వీర జవాన్లకు ఘన నివాళి జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు జనసేన పార్టీ

శతఘ్ని న్యూస్: తమిళనాడులో హెలికాప్టర్ ప్రమాదంలో బిపిన్ రావత్ మరియు వారితో పాటు పదకొండు మంది జవాన్లకు వారి చిత్రపటానికి పూలదండ వేసి మౌనం పాటించి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తునికిపటి శివ, వై నరసింహారావు, గోపయ్య, సతీష, నవీను, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

గాదె వెంకటేశ్వరరావును సన్మానించిన నూజివీడు జనసేన

శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా, ప్రముఖ హైకోర్టు న్యాయవాది గాదె వెంకటేశ్వరరావు గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నూజివీడు జనసేన శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. భవిష్యత్తులో గుంటూరు జిల్లాలో తిరుగులేని రాజకీయ శక్తిగా జనసేన పార్టీ నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నూజివీడు నియోజకవర్గం నాయకులు హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మరిదు శివరామకృష్ణ , జనసేన నూజివీడు పట్టణ నాయకులు ముత్యాల కామేష్, వెంకటాయ పాలెం గ్రామ జనసైనికుడు ఇంటూరి చంటి, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు దొండపర్తి ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సిద్ధాంతాల అవగాహనపై పాదయాత్ర

శతఘ్ని న్యూస్: పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజలలో అవగాహన పెంచడం కోసం పాదయాత్ర నిర్వహిస్తున్న విశ్రాంత ఉద్యోగి శ్రీ బుర్ర సూర్య ప్రకాష్ కి మద్దతుగా ఇంచార్జ్ శ్రీమతి శేషుకుమారి భర్త డాక్టర్ మాకినీడి వీరప్రసాద్ 2వ రోజు పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో ప్రచారంలో పాల్గొన్నారు. డాక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు గ్రౌండ్ లెవెల్ లోకి తీసుకువెళ్ళటం వలన పార్టీ చాలా బలపడుతుందని, ఈ కార్యక్రమంలో జన సైనికులు, నాయకులు, వీరమహిళలు ఆ పెద్దాయనకి తోడుగా ఉండి నడిపిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కందరాడ జనసేన ఎంపీటీసీ పిల్లా సునీత (దినేష్) చీకోలు రాజశేఖర్, మైనా బత్తుల చిన్న, మేళం బాబి, యాండ్రపు శ్రీనివాస్, పెంటకోట కృష్ణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ మండలంలో రైతులను కలిసిన జనసేన పార్టీ

శతఘ్ని న్యూస్: కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు శ్రీ వెంకప్ప ఆధ్వర్యంలో దేవనకొండ మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట, ఉల్లి పంట, మిరప పంట లను పరీక్షించటం జరిగింది. కరిడికొండ, అలరుదిన్నె, కొత్తపేట గ్రామ పొలాల్లో రైతులను కలిసి నష్టపోయిన పంటల గురించి తెలుసుకున్న జనసేన పార్టీ స్థానిక మండల, గ్రామ నాయకులు.

తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని, గత నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల్లో నష్టపోయిన ఒక ఎకరానికి సుమారు 15 వేల నుంచి 25 వేల వరకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని జనసేన తరపున డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో నందు, రామ లక్ష్మణ్, ఆంథోని మరియు జనసేన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

సీతారాముల పంచలోహల విగ్రహాలను బహుకరించిన జనసేన

శతఘ్ని న్యూస్: చోడవరం నియోజకవర్గం, బుచ్చయ్యపేట మండలం, జనసేన పార్టీ తరపున, జన సైనికులు విరాళాలతో 10,500/- రూపాయలతో 8 Kg ల బరువుతో కూడిన పంచలోహ విగ్రహాలను పొట్టిదొరపాలెం గ్రామంలో రామాలయానికి సీతారాముల వారి పంచలోహల విగ్రహాలను బహుకరించడం జరిగింది.

కిడ్నీ బాధితుడికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జనసేన

శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గం, అనంతగిరి మండల కేంద్రంలో గల కిడ్నీ బాధితుడు అమిటి లక్ష్మణరావును శుక్రవారం ఉదయం జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి, సన్యాసిరావు వారి ఇంటి వద్దకు వెళ్లి బాధితుడుని పరామర్శించడం జరిగింది. అనంతరం బాధితుడికి నిత్యావసర సరుకులు జనసేన పార్టీ పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా అరకు నియోజకవర్గ నాయకులు. ఎక్స్ ఎంపీటీసీ సాయిబాబా మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం స్పందించి బాధితుడు అయిన లక్ష్మణరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరమహిళ రత్న ప్రియ, అల్లంగి రామకృష్ణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన యువజన విభాగ కమిటీ నియామకం

శతఘ్ని న్యూస్: ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో జనసేన పార్టీని బలోపేతం చేసేలా, ప్రజల్లోకి బలంగా పార్టీని తీసుకువెళ్లాలనే జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జ్ శ్రీ నేమూరి శంకర్ గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ శ్రీ మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ కోసం తొలి నుండి కష్టపడిన యువ జనసైనికులను నాయకులుగా తీర్చిదిద్దే ప్రణాళికతో జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన పార్టీ యువజన విభాగం కార్యవర్గాన్ని ప్రకటించారు. రానున్న రోజుల్లో మండల, నియోజకవర్గ స్థాయి యువజన కమిటీలను కూడా పూర్తిస్థాయిలో వేసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయనున్నామని, రానున్న ఎన్నికలో విజయం లక్ష్యంగా పనిచేయనున్నామని జనసేన పార్టీ తెలంగాణ యువజన విభాగం అధ్యక్షులు శ్రీ వంగా లక్ష్మణ్ గౌడ్ తెలిపారు.

జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన విభాగం.

రామగిరి శివ సాయి అధ్యక్షులు
పున్నం రాంబాబు – ఉపాధ్యక్షులు
ఈట విద్యా సాగర్ – ఉపాధ్యక్షులు
జూలకంటి కార్తిక్ – ఉపాధ్యక్షులు
కారింగు కుమారస్వామి గౌడ్ – ప్రధాన కార్యదర్శి
పెద్దపొంగు కిషోర్ ఆర్గనైజింగ్ – సెక్రటరీ
చిమట సాయిరాం – ఆర్గనైజింగ్ సెక్రటరీ
కాలకోటల నవీన్ – సెక్రటరీ
రాంపల్లి అనిల్ కుమార్ – సెక్రటరీ
కందుకూరి సైదులు – ఎక్సిక్యూటివ్ సభ్యులు
మామిడి జానయ్య – ఎక్సిక్యూటివ్ సభ్యులు
కందికంటి సంజీవ – ఎక్సిక్యూటివ్ సభ్యులు
వెంపటి పరమేష్ – ఎక్సిక్యూటివ్ సభ్యులు
ఆవుదొడ్డి పవన్ – ఎక్సిక్యూటివ్ సభ్యులు
రావుల సతీష్ –ఎక్సిక్యూటివ్ సభ్యులు
16 . కమ్మంపాటి మహేష్ – ఎక్సిక్యూటివ్ సభ్యులు
బాణోత్ సాయిరాం – ఎక్సిక్యూటివ్ సభ్యులు
ముదుసు సురేష్ – ఎక్సిక్యూటివ్ సభ్యులు
మాలోత్ లచ్చిరామ్ – ఎక్సిక్యూటివ్ సభ్యులు
గుగులోత్ కళ్యాణ్ – ఎక్సిక్యూటివ్ సభ్యులు